

బాల
(1945-1959)
Abroad:
US $70
(Including packing and forwarding charges by Air Mail)
1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)
Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust"
payable at "Hyderabad" and sent to :
1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040 - 2707 1500
వాహిని బుక్ ట్రస్ట్






















వాహిని బుక్ ట్రస్ట్

1-9-286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044


"BALA" Children's Illustrated Monthly

# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)** **న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**

బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మువ్వలు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిశ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & సాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి

***1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)***

**Abroad: US $70 *(including packing and forwarding charges by Air Mail)***

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**













సంపుటి : 5
సంచిక : 11
ఫిబ్రవరి : 2006

# రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **అత్తగారి కథలు** ముఖచిత్ర చిత్రిలు : **బాపు** (1961, 66–67)

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

అనగనగా ఒక మంచి కథ ... 16
అత్తగారూ-నీళ్లబండి బసవయ్యా
- భానుమతీ రామకృష్ణ
కథాప్రహేళిక ... 26
పోయినోళ్ళు అందరూ మంచోళ్ళు
- యడవల్లి రత్నమాల
ప్రత్యేక కథ :: అత్తగారూ - సీరియెస్సూ...
- పొత్తూరి విజయలక్ష్మి ... 34
ఇది నా కథ - బాగుంది కదూ? ... 46
- తుంగతుర్తి వెంకట నారాయణ
తెరువు - ఆదూరి వెంకట సీతారామమూర్తి ... 54
అనగనగా ఒక మంచి కథ ... 63
చక్రపాణి ఇంద్రలోక యాత్ర
- భానుమతీ రామకృష్ణ
కథాపీఠం :: బంధం - అర్నాద్ ... 73

## విశేష రచనలు

తెలుగు వెలుగు - 2 ... 11
భానుమతి 'అత్తగారు' - కొడవటిగంటి కుటుంబరావు... 12
ప్రచురణకు స్వీకరించిన రచనలు ... 70

## ప్రత్యేక రచన

నవలా రచయితగా అర్నాద్
- కవనశర్మ ... 29

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
సాహితీవైద్యం - వసుంధర ... 40
ముళ్ళ కుర్చీలు - ఎలక్ట్రాన్ ... 50
అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి ... 58
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 72
అమెరికా కోకిలమ్మ పదాలు - డా. వేద ... 85
రచనా సమీక్ష ... 94

## సీరియల్ రచనలు

వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 20
ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 86
అమెరికాలక్షేపం - వంగూరి చిట్టెన్ రాజు... 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,
హైదరాబాద్-500001
ఫోన్:24614641, 24602491

***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**ఆ**ధునిక తెలుగు సాహిత్యంలో మధురవాణి, గిరీశం పాత్రలు అజరామరమైనవి. ఆ తర్వాత చిలకమర్తివారి 'గణపతి'; మొక్కపాటివారి 'పార్వతీశం'; ముళ్ళపూడివారి 'బుడుగు'; బుజ్జాయిగారి 'డుంబు'; భానుమతీరామకృష్ణగారి 'అత్తగారు' సజీవమూర్తులుగా తెలుగువారి యిండ్లలో మెసలుతున్న ఊహాజనిత వ్యక్తులు.

"సాహిత్యంలో విశ్వనాథ సత్యనారాయణగారు నాకు గురువు. నా హ్యూమర్ ఆయన దగ్గిర నేర్చుకున్నదే! 'నీకు గుర్తున్న చిన్న సంఘటన తీసుకొని దానికి కల్పన జోడించి కథ రాయ'మని ఆయనే ప్రోత్సహించారు. కలకత్తా వెళ్ళేటపుడు జరిగిన సంఘటన 'మరచెంబు' కథగా వ్రాశాను. దానిని విశ్వనాథ వారే కరెక్ట్ చేసి మేగజైన్‌కు పంపారు. ఆ కథ నా 14వ ఏట రాశాను. సాహిత్యపరంగా ఆయన దగ్గరెన్నో మెలకువలు నేర్చుకున్నాను" – భానుమతి (చూ॥ 'రచన ప్రతిష్ఠాత్మక జన్మదిన ప్రత్యేక సంచిక (1999)లోని భానుమతిగారి ప్రత్యేక ఇంటర్వ్యూ. బహుశః అదే ఆవిడ యిచ్చిన చివరి సమగ్ర యింటర్వ్యూనేమో! ఈ 516 పేజీల సంచిక కావలసిన వారు రూ. 100/- ఎం.ఓ./డి.డి. ద్వారా పంపితే రిజిష్టర్డు పోస్టులో పంపగలము).

భానుమతిగారి బహుముఖ ప్రజ్ఞాపాటవాలు ఎవరికి తెలియవు గనుక?! రచయిత్రిగా భానుమతిగారు సృజించిన 'అత్తగారు' తెలుగిళ్ళలో తిష్టవేసుకుందనడంలో అతిశయోక్తి లేదు. ఆ రోజుల్లో (1960 ప్రాంతాలలో ఆంధ్ర సచిత్ర వారపత్రిక, యువ మాసపత్రికలలో ఆ కథలు – ముఖ్యంగా దీపావళి సంచికల్లో – వచ్చేవి. అవి కొని ఆబగా చదువుకొనని సాహితీప్రియులు అరుదు, ఆ రోజుల్లో.

మొదటగా 'అత్తగారి కథలు' (7 కథలు) సంపుటిని 'యువ బుక్స్', హైదరాబాద్ వారు ప్రచురించారు. అట్టమీదా, లోపల ఏడు బొమ్మలతో బాపుగారు ఆ పుస్తకానికి మరింత వన్నె తెచ్చారు. ఆ తర్వాత వచ్చిన కథలను 'అత్తగారి కథలు-2' పేరిట 1966లో ఎమెస్కో వారు ప్రచురించారు. మొదటి సంపుటిని మరలా ఎం.శేషాచలం అండ్ కో వారు పునః ప్రచురించారు. అలాగే 'భానుమతి కథానికలు' ప్రచురితమైంది. 2001లో రెండు భాగాలూ కలిసి ఒకే సంపుటిగా వచ్చి ప్రస్తుతం లభ్యంగా ఉంది. వీటన్నింటికీ బాపుగారి వర్ణచిత్రాలు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. 'అత్తగారి'కి ప్రాణం పోసింది భానుమతిగారైతే రూపాన్నిచ్చింది బాపుగారు. ఆ విధంగా ఆ పాత్ర మన మనస్సుల్లోనూ, కళ్ళల్లోనూ కదలాడుతూనే ఉంది.

'అత్తగారి కథలు' (1961)కి కొడవటిగంటి కుటుంబరావుగారు "భానుమతి 'అత్తగారు'" అంటూ ముందుమాట రాశారు. ఆంధ్రసచిత్రవారపత్రిక వారు "తెలుగు వెలుగు" శీర్షికలో రెండవ వ్యాసం భానుమతిగారి గురించి రాశారు.

భానుమతిగారు అందుకున్న బిరుదులు, అవార్డులూ, రికార్డుల కన్నా పై రెండూ మిన్న అన్నది అభిజ్ఞుల అభిప్రాయం. కాదనగలమా?!

'రచన' ప్రారంభ సంచిక ఎక్కడ ఎలా చూశారో తెలియదుగాని భానుమతిగారు "మంచి పత్రిక" అన్నారు. "మళ్లీ కథ రాయడం తటస్థపడితే మీకు పంపుతా"ననీ అన్నారు. కానీ అలా జరగలేదు. అందుకే పొత్తూరి విజయలక్ష్మిగారి చేత ప్రత్యేకంగా రాయించిన "అత్తగారూ- సీరియస్సూ..." కథని మా పాఠకులకు ఈ సంచికలో అందిస్తున్నాము. ఈ కథను భానుమతిగారే రాశారేమో అని లీలామాత్రంగా అనిపించినా మా ప్రయత్నం ఫలవంతమైనట్లే లెఖ్ఖ!

తెలుగువారికి సునిశిత హాస్య రచనలతోపాటుగా ఒక సజీవమూర్తిని అందించిన రచయిత్రి

భానుమతీ రామకృష్ణగారి దివ్యస్మృతికి ఈ సంచికను అంకితం చేస్తూ....

శాయి

**159**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

బీనాదేవిగారి కథ "ఇదీ తెలుగే" అందరినీ ఆనందింపజేసింది. మనస్ఫూర్తిగా హాయిగా నవ్వగలిగే యిలాంటి కథ నెలనెలా కాకపోయినా అవకాశం వున్నప్పుడల్లా ప్రచురిస్తే పాఠకులకు కొత్త సంవత్సరంలో మీరిచ్చే కానుకగా మనస్సులో పదిలపరచుకుంటాం. ప్రముఖ వ్యక్తి శ్రీమతి భానుమతిగారి 'అత్తగారి కథలు' ప్రచురించే అవకాశం వుందేమో సంపాదకులు ఆలోచించాలనే మాకోరిక.

**– ఆర్. ఇంద్రావతి** (విజయవాడ)

వివిధ శీర్షికలు, ఆకట్టుకునే కథలు – వీటికి ధీటుగా ఆకర్షణీయమైన ముఖచిత్రాలతో ముస్తాబై, నెలనెలా దర్శనమిస్తున్న 'రచన'కు అభినందనలు.

ఎంతో శ్రద్ధతో కృషి చేసి, మీరు వెలువరించిన 'బాల – విహంగ వీక్షణ సంపుటాలు' ఈ మధ్యనే చదివే అవకాశం కలగటం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సంపుటాలు చూస్తే, ఎందరెందరో వయసు మళ్ళిన దశలో, తమ బాల్యస్మృతులు నెమరు వేసుకుంటారు. ఇంతటి పరిశ్రమను ఎంత ప్రశంసించినా తక్కువే అనుకుంటాను. ఆనాటి నా రచనల నుండి కూడా ఒక కథ ఎంపిక కావడం చిన్ననాటి జ్ఞాపకాలకి నాకెంతో ఆనందానుభూతి కలిగించింది.

మాతృభాషను ప్రేమించే ప్రవాసాంధ్రుల సంఖ్య, దేశ విదేశాల్లో పెరుగుతున్న దృష్ట్యా వైవిధ్య భరితంగా వెలువడుతున్న 'రచన' అంతర్జాతీయ వ్యాప్తి చెంది, మన్ననలందుకుంటుందని ఆశిస్తున్నాను.

**– తెన్నేటి అహల్యాదేవి** (హనుమకొండ)

ప్రతినెలా రమణీయ సుందరంగా వెలువడుతున్న 'రచన' ముఖ్యంగా సంక్రాంతి ముగ్ధశోభాయమానంగా రావడం సంతోషాన్ని కలిగించింది.

'కథాప్రహేళిక' విశ్లేషణలు 137/138 మాత్రమే ప్రచురితమవడం నడుస్తున్నది 158 కావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. మరీ అంత వెనుకబాటుకు ఈ విషయంలో పాఠకులు సహించగలరా! మీరే ఆలోచించండి!

*(అవున్నిజవే! పీత కష్టాలు పీతవి అన్నట్లు అలా ఆలీశం అయింది. విశ్లేషణల ఎంపికకు కొందరు కథకులకు పంపడం వారి నుంచి అందకపోవడం ఒక కారణం. ఫలితాలు వరుసగా ప్రచురించాలనుకోవడం మరో కారణం. రాబోయే మూడు నాలుగు నెలల్లో ఫలితాల ప్రచురణను క్రమబద్ధీకరించగలము – సం॥)*




మీ సంపాదకీయం – నిజంగా హైలైట్. మనసుకు పూర్తిగా వెనుకటి తరాల గొప్పతనానికి ఈడ్చుకెళ్ళింది. 'పత్తేదారు' అనే మాసపత్రికకు కూడా వచ్చిందా! ఏదో గుర్తుకొచ్చింది. చిన్న చిన్న నవలలు అందమైన ముఖచిత్రంతో – ఉత్కంఠ భరితంగా వెలువడేవి. చాలా పుస్తకాలు 'పావలా'కు దొరికేవేమో కూడా. ఒక విధంగా చూస్తే ఆ 'తాతల' మూతులు ఈ తరానికి తెలియజెప్పే ప్రయత్నం ప్రశంసార్హమైంది. 'డిటెక్టివ్ కథల పోటీ' ఒకటి ఎవరయినా స్పాన్సర్ చేయగలిగితే బావుండు. కథాసన్నివేశాలు ఆధునికంగా వెలువడే వీలుంది. ప్రయత్నించండి. సఫలీకృతమౌతారనే నమ్మకముంది.

**– రావెల పురుషోత్తమరావు** (గుంటూరు)

తెలుగు భాషకి, తెలుగు కథకి 'రచన' చేస్తున్న సేవ ఇంత అని ఎవరూ చెప్పలేరు. 'రచన' ప్రథమ సంచిక నుండి క్రమంతప్పకుండా చదువుతున్నాను. 'రచన'ని ఇంకా అభివృద్ధిలోకి తీసుకురావాలని మాలాంటి సాహిత్యాభిమానుల కోరిక.

ప్రతినెలా కథాపురస్కారానికి ఒక నెలకి శాశ్వత సహాయము చేస్తే ఎలాగుంటుంది అన్నది ఒక ఆలోచన. దాని గురించే మీతో చర్చిద్దామని అనుకుంటున్నాను.

**– దూర్వాసుల దక్షిణామూర్తి** (విశాఖ)

'రచన' చాలా చాలా బాగుంటున్నది. ఒంటరితనంతో బాధపడే వారికి నేను జంటగా ఉన్నానని నిరూపించుకుంటుంది 'రచన'. ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఉంటాము. 'రచన'లోని ప్రత్యేకత 'పజిల్సు', 3 ప్రశ్నలు ఒకే జవాబు మెదడుకి చాలా పని కలిపిస్తున్నాయి. 'రచన'కి మాకు తోచిన ఆర్థిక సాయం చేయాలన్న సంకల్పము ఉన్నది. అది జరగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. కథలన్నీ హైలైట్సు. చదివేసి పడేసే మాసపత్రిక కాదు. కొత్తదనం, మళ్ళీ మళ్ళీ చదవాలనే ఆసక్తిని కలిగించే అద్భుతమైన పత్రిక 'రచన'. ఈ పత్రిక కలకాలం ఇలాగే కొనసాగుతూ, ఒంటరివాళ్ళకి తోడుగా ఉండాలని కోరుకుంటున్నాను.

**– డి.జె. కుమారి** (బరంపురం)

'రచన' రెగ్యులర్‌గా వస్తున్నందుకు ఎంతో సంతోషం. ప్రతి నెలా వస్తున్న 'అమెరికాలక్షేపం' వ్యంగ్య, హాస్య చిరుజల్లులతో మా హృదయాలను అలరిస్తున్నది! నవంబర్ 'రచన'లో ప్రచురితమైన 'ఎదలో ఒక పొదరిల్లు' కథ బాగుంది. నగరాలలో ఫ్లాట్స్ కల్చర్ చూసి, పచ్చని మొక్కలతో, చెట్లతో, రంగురంగుల పూలతో, పిందెలతో, పండ్లతో నయనానందకరం కావించే గృహ ప్రాంగణాలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఇందుకు ధనాశ ఒక కారణం కాగా, పెరుగుతున్న జనాభా మరో కారణంగా చెప్పవచ్చు.

**– యం. పద్మావతి (వాచస్పతి)** (తిరుపతి)

నా చిన్నతనం, చదువు అంతా బీహారు, మధ్యప్రదేశ్‌లలో జరిగింది. అందువల్ల, పద్ధతి ప్రకారం, స్కూల్లో తెలుగు చదువుకోలేకపోయాను. అమ్మ ఇచ్చిన అక్షర జ్ఞానంతో ఆంధ్రప్రభలోని "బాలప్రభ" చదివి తెలుగు కొంతవరకు నేర్చుకున్నాను అప్పట్లోనే. (దాదాపు 50 సంవత్సరాల క్రితం) రేడియో అన్నయ్య, రేడియో అక్కయ్యల "బాలానందం" కార్యక్రమం విని ఆనందించేవాణ్ణి.

అప్పుడు "బాల" మాసపత్రిక అక్కడ దొరికేవి కాదు. ఆ లోటు ఇప్పుడైనా తీరుతుందనేది ఒక కారణమైతే "తాతయ్యా కథ చెప్పవా" అని జనరేషన్ నెక్స్ట్ టు నెక్స్ట్ వాళ్ళడిగితే చదివి చెప్పడానికి ఒక రిఫరెన్స్ బుక్ వుంటుందనేది మరొక కారణం.

**– డా. కె.ఎస్. అనంత్** (విశాఖ)

మకర సంక్రాంతి లక్ష్మిలా వెలుగుతున్న ముఖచిత్రం బాగుంది. కార్టూన్లు చక్కగా ఉన్నాయి. పజిల్స్ పేజీలు సులభంగా విడదీసేలాగున పంచింగ్ యివ్వండి. 'అమెరికా జీవితం' కవిత యథార్థంగా ఉంది. వీరవిక్రమార్కుము, చిత్తరువులలో కూడిన కథ హృద్యంగా ఉంది.

కామన, వేమన హేతుబద్ధ పరిశీలన బాగుంది. 'చందాకూపన్లు' ప్రచురించినంత మాత్రాన పాఠకుడికి చలనము వస్తుందా? 'కళారత్నం గంగారత్నం సహస్ర మాసోపజీవి' మరణం దురవస్థ కావడం విచారకరం. 'పజిలింగ్ పజిల్' కుతూహలంగా ఉంటుంది. స్థాయిగా ఉన్న పత్రికను, పాఠకులు కాపాడుకోవాలి.

**– వాస్తు రామచంద్ర** (నెల్లూరు)

# ఓ.టీ.




...అంటే ఏ హోటల్లోనో, కాంటీన్ లోనో ఒక 'టీ' అని సర్వర్ కిచ్చే ఆర్డరు కాదు.

'ఓవర్ టైమ్!'

ఈ పదానికి మన దేశంలో ముక్తసరి పదం లేదు. వివరంగా చెప్పుకోవల్సిందే. నిర్ణీతమైన, లేదా నిర్ధారితమైన కార్య నిర్వహణా సమయానికి యిరువైపులా పనిచేయడం అని చెప్పుకోవాలి. యిది వాస్తవానికి నిర్ధారితమైన పనికన్నా అధిక మైన పని చేసినందుకు వర్తించాలి. కాని దీనికి మన దేశంలో కొత్త భాష్యం చెప్పు కోవాలి. కాలహరణం గావించి, కాల జాప్యం చేసి నిర్ణీతమైన సమయంలో చేయ వలసిన పనిని హద్దులు దాటి పూర్తి చేసి అదనపు ఆదాయం సమకూర్చుకోవడం. కేవలం సంతకాలు పెట్టడానికే జీతాలనీ, 'రోటీ' కోసం ఓ.టీ. అనీ వెన్ను విరుచుకొని సమాధానం చెప్పేవాళ్ళు చాలామంది ఉన్నారు.

రాజశేఖరం ఉదయం తన ఆఫీసు గదిలో కూర్చున్నాడో లేదో, బల్ల మీది టెలిఫోన్ మ్రోగింది. అవతల పక్క నుంచి జనరల్ మేనేజర్ 'సక్సేనా' పలకరించాడు.

"గుడ్ మార్నింగ్, రాజశేఖర్! 'సైట్'లో మూడో నెంబరు కంప్రెసర్' పని చెయ్యడం మానేసిందట. ఈ ఉదయం మార్నింగ్ ప్రొగ్రెస్ రిపోర్ట్‌లో చూశాను. సెంట్రల్ వర్క్ షాప్ వాళ్ళు మన వద్ద నుంచి లక్ష రూపాయలు శాంక్షన్ తీసుకొని, దాన్నీ మధ్యనే బాగుచేయించిన సంగతి నీకూ తెలుసు. ఈ విషయాన్ని వెంటనే తెలియ జెప్పకపోతే తప్పంతా మన ఫీల్డ్ యూనిట్ మీద రుద్దిపారేస్తారు! నువ్వు వెంటనే సైట్‌కి వెళ్ళి, వివరాలు తెలుసుకొనిరా. రేపు జరిగే పదకొండు గంటల 'టెక్నికల్ రివ్యూ మీటింగ్‌లో ఏకి పారేస్తాను. మరో విషయం నిన్న రాత్రి షిఫ్ట్ రెండు గంటలు ఆలస్యంగా చేరిందట. అందువల్ల సైట్‌లో ఉన్న మధ్యా హ్నం షిఫ్ట్ వాళ్ళకి రెండేసి గంటలు ఓ.టీ. యివ్వాల్సి వచ్చిందని 'షిఫ్ట్ ఇన్‌ఛార్జ్' టెలి ఫోన్ చేశాడని డి.జి.ఎమ్. నాకు టెలిఫోన్ చేసి చెప్పాడు. ఆ విషయమ్మై కూడా వివ రాలు తెలుసుకొనిరా. రేపు మీటింగ్‌లో ట్రాన్స్‌పోర్ట్ సెక్షన్ భరతం పడతాను! ఈ సాయంత్రానికల్లా ఈ రెండు వ్యవహారాల విషయమై నాకు వివరాలందాలి."

రాజశేఖర్ సమాధానం చెప్పకముందే ఫోన్ క్లిక్‌మంది. వెంటనే స్టెనోని యింటర్ కాంలో సంబోధిస్తూ, "స్టెల్లా! ట్రాన్స్‌పోర్ట్ కంట్రోల్ రూంకి ఫోన్ చేసి, డ్రైవర్ చంపక్ లాల్ కనక వస్తే, వెంటనే జీప్‌ని తీసుకు రమ్మని చెప్పు. వెంటనే సైట్‌కి వెళ్ళాలి" అని ఆదేశమిచ్చాడు.

ఓ పది నిముషాల తర్వాత స్టెనో, "జీప్ డ్రైవర్ చంపక్‌లాల్ మీతో మాట్లాడడానికి వచ్చాడు. ఏదో చెప్పాలట," అని చెప్పగానే, "లోపలికి పంపు" అన్నాడు రాజశేఖరం.

చంపక్‌లాల్ రాజశేఖరం గదిలో అడుగుపెట్టోనే, "నమస్తే శాకర్ సాబ్! సైట్ వెళ్ళాలన్నార్ట కదా? జీప్‌కి హెడ్‌లైట్లు వెలగటల్లేదు!" అన్నాడు.

"బ్రేక్‌లైట్లు పన్జేస్తున్నాయా?" రాజ శేఖరం ప్రశ్నించాడు.

"అవి పన్జేస్తున్నాయండి."

"మరింకేం? మూడింటికల్లా తిరిగి వచ్చేసేదే కదా. పగలప్పుడు హెడ్‌లైట్లు వెల గకపోతే కొంపేమీ మునిగిపోదు!"

"సార్, వెళ్ళడమంటే మీ చేతుల్లో ఉంది కాని, తిరిగి రావడం మీ చేతుల్లో ఉండదని అందరికీ తెలుసు. సైట్ గొడవల్లో మీరు టైం మర్చిపోతారు. అదీకాక, రానూ పోనూ కలిపి దాదాపు నూట అరవై కిలోమీటర్లు ప్రయాణం చెయ్యాలి. మన బండి ఏదైనా ట్రబుల్ యిచ్చినా, లేదా హైవే మీద ట్రాఫిక్ జామ్ అయినా, ఆలస్యమైపోయి చీకటి పడిపయిందనుకోండి – బండి నడపడం నా సాధ్యం కాదు. ఏదైనా జరిగితే తప్పంతా నా మీద రుద్దేస్తారు!"

''ఆటో వర్క్‌షాప్‌లో బాగుచెయ్యడానికి యివ్వవలసింది!"

"ఏది సార్! నిన్న సాయంత్రం మన జీప్‌ని సెక్యూరిటీ సెక్షన్ తీసుకువెళ్ళిందిట. రాత్రి పన్నెండింటికి తీసుకువచ్చి, హెడ్‌లైట్లు వెలగటల్లేదని కంట్రోల్ రూంలో చెప్పి వెళ్ళి పోయాడట. నేనిప్పుడే కదా, డ్యూటీలోకి వస్త! ఆటో సెక్షన్‌లో రిపేర్ చేయించి తీసుకువస్తాను."

"అటువంటప్పుడు కంట్రోల్ రూం వాళ్ళు మరో బండి పంపవచ్చుగా?" – రాజశేఖర్ గొంతులో కాస్త విసుగు ధ్వనిం చింది.

"ఉదయమే జనరల్ పూల్‌లో ఉన్న రెండు జీప్‌ల్ని యిద్దరు సి.ఇ.లు తీసుకు పోయార్ట. మూడో బండిని నిన్న సాయం త్రం తీసుకువచ్చిన డ్రైవర్ పార్క్ చేసి, బండి తాళం తీసుకుపోయాడట! తను నడుపు తోన్న బండిని మరొహాళ్ళు నడపడానికి ఆ డ్రైవర్ కాని, తనకి ఎలాట్ చేసిన బండిని మరొహరికివ్వడానికి ఆ డి.జి.ఎం.గారికి కాని యిష్టం లేదు సార్!

*(మిగతాభాగం పత్రికలో చదవండి)*



'అత్తగారి కథలు' సృష్టికర్త భానుమతీ రామకృష్ణగారికి నివాళిగా ప్రత్యేక కథ!

# అత్తగారూ- స్వర్గంలో సీరియస్సూ...

పరిచారికలూ, అంగరక్షకులూ హడావిడిగా పరుగులు పెడుతున్నారు. అగరు ధూపాలు వేస్తున్న ఒక పరిచారిక కించిత్తు విసుక్కుంది.

"ఏమిటీ హడావిడి. నిలుచున్న చోట నిల్చోనీకుండా హడావిడి పెట్టి చంపేస్తున్నారు. చేసిన పనే మళ్ళీ చేయిస్తున్నారు. ఇంతకీ ఎవరొస్తున్నారుట? చక్రవర్తులా? మహారాజులా? పురుషులా? పురుషోత్తములా?" అంది.

"ఏమో మరి, మనందరినీ పరుగులు పెట్టించడం కాదు. ఆయనే పాపం చాలా టెన్షను పడిపోతున్నారు. మనకి చెమటలు పట్టవు కాబట్టి సరిపోయింది గాని లేకపోతే ఈపాటికి నాలుగు బక్కెట్లు చెమటలు కక్కుకునేవారు" అంది రెండో పరిచారిక.

"ఎవరు? ఎవరు పడిపోతున్నారు టెన్షనూ?" అడిగింది పరిచారిక నెంబర్ వన్.

"ఇంకెవరు! సాక్షాత్తూ దేవేంద్రులవారు!"

"ఏవిటీ ఆయనే కంగారు పడుతున్నారూ అంటే ఇదేదో కొత్త విషయమే! ఆయన మామూలుగానే గాభరా పడిపోయి అందర్నీ గాభరా పెట్టేస్తారు. తీరా చూస్తే ఏమీ వుండదు" అంది పరిచారిక నెంబర్ వన్.

"కాదులే ఈసారి ఆయన కొత్తరకంగా కంగారు పడుతున్నారు" - సమాధానం చెప్పింది నెంబర్ టూ పరిచారిక.

"సర్లే మరికాసేపు ఆగితే ఏవిటో విషయం తెలుస్తుంది కదా! ఈలోగా మనం టెన్షను పడడం ఎందుకు? మన పని మనం చేసుకుందాం!" అంది మొదటమ్మాయ్.

అంతలోనే ఒక పెద్దాయన వచ్చి, "ఏవిటా కబుర్లు! ఇంకా బోలెడంత పనుంది. కబుర్లాపి పని చెయ్యండి" అని కసిరాడు.

"చేస్తున్నాం లేవయ్యా. ఆ పని మీదనే వున్నాం. నువ్వేం అజమాయిషీ చెయ్యక్కర్లేదు" అన్నారు పరిచారికలు మళ్ళీ పన్లో మునిగి పోతూ.

ఆ తర్వాత నాలుగు రోజులు స్వర్గంలో అంతా హడావిడీ - సందడి. అన్నీ సవ్యంగా వున్నాయో లేదో అని ఒకటికి పదిసార్లు చూసుకుని తృప్తిపడ్డారు.

అంతా ఎదురు చూస్తూన్న శుభ ముహూర్తం రానేవచ్చింది. వందిమాగధులతో, సకల మర్యాదలతో, ఛత్రచామరాది లాంఛనాలతో దేవేరీ సహితంగా స్వర్గ ద్వారం వద్దకు వేంచేశారు దేవేంద్రులవారు.

మెల్లిగా వచ్చి ఆగింది విమానం. కుడి కాలు ముందు పెట్టి దిగింది భానుమతి గారు.

మంగళవాయిద్యాలు మారుమ్రోగాయి. పుష్పవర్షం కురిసింది. బహుపరాకులు పలికారు.

పొత్తూరి విజయలక్ష్మి

"స్వాగతం అమ్మా, సుస్వాగతం!" అంటూ స్వాగతం పలికారు ఇంద్రులవారు.

సుతారంగా కళ్ళజోడు సవరించుకుంటూ - "ఎవరు నాయనా మీరు? మిమ్మల్ని నేనింతకు ముందు చూడలేదే!" అందావిడ సంభ్రమాశ్చర్యాలతో.

"నేను స్వర్గలోకాధిపతిని. దేవేంద్రుడిని" - సమాధానం చెప్పాడాయన.

మరింత ఆశ్చర్యంలో మునిగిపోయిందావిడ.

"అంటే దేవేంద్రులు మీరేనా, నమ్మలేకుండా వున్నాను" అంది నోటితో నవ్వుతూనే నొసలుతో వెక్కిరింతగా.

"ఇందులో సందేహం ఏముందమ్మా? నేనే దేవేంద్రుడిని. మీకు నమ్మకం ఎందుకు కలగడం లేదు?" అడిగారు ఇంద్రులవారు.

"అదికాదు, మీరు చూడబోతే దివ్య తేజస్సుతో వెలిగిపోతున్నారు. ఆ దర్పం, ఆ ఠీవి - మా సినిమాల్లో దేవేంద్రుడంటే ఎప్పుడూ నిద్రమొహంతో నీరసంగా వుంటాడు" అనేసింది భానుమతిగారు.

ఇంద్రుడి మొహం మాడిపోయింది. అది చూసి ఆవిడ పాపం నొచ్చుకుంది.

"ఏమనుకోకండి. వున్నమాట ఠపీ మని మాట్లాడ్డం నాకు అలవాటు. అంతా అహంకారం అంటారు. కాదు ఆత్మాభిమానం అంటాను నేను" అన్నారు ఆవిడ.

"అవునమ్మా, అందరూ ఆ మాటే చెప్పారు. ఇకపోతే మీరు చెప్పింది అక్షరాలా నిజం. అక్కడ సినిమాల్లో ఇంద్రుడిని ఒకటి

రెండుసార్లు చూడటం తటస్థించింది. జీవితం మీద విరక్తి కలిగింది. ఆత్మహత్య చేసుకోవాలనిపించింది కానీ మాకది సాధ్యం కాదు కదా!" అన్నారు ఇంద్రులవారు.

"బాధపడకండి. ఏం చేస్తాం? ఇంద్రుడి విషయంలో మాత్రమే కాదు లెండి. మా సినిమా వాళ్ళు పంచ పాండవుల్లో నకుల సహ దేవులనూ, దశరథ పుత్రుల్లో భరత, శత్రుఘ్నులనూ లెక్క చెయ్యరు. ఏబ్రాసి వాళ్ళను ఎంచి మరీ తీసుకొస్తారు. వాళ్ళేమో ఆవలించుకుంటూ, బుర్రలు గోక్కుంటూ వుంటారు. ఒక్కో సందర్భంలో మహారాజు మసిదీపంలా వుండి వింజామర వీచే సేవకుడు వెలిగి పోతూ వుంటాడు" అని సర్ది చెప్పింది భానుమతిగారు.

ఇంద్రుడి మొహం మళ్ళీ కళకళలాడింది.

"ఇక్కడేనా కబుర్లన్నీ లోపలికి తీసుకు వెళ్ళండి" అంటూ కర్తవ్యం గుర్తు చేశారు దేవేంద్రుని ఆంతరంగీకులు.

"దయ చెయ్యండి" అంటూ లోపలికి తీసుకువెళ్ళారు, ఉచితా సనం మీద కూర్చో బెట్టారు.

"ఏం పుచ్చుకుంటారు? కాఫీ, టీ, కూల్ డ్రింక్?" అడిగారు.

మళ్ళీ ఆశ్చర్యపోయారు భానుమతి గారు.

"స్వర్గంలో కూడా ఇవన్నీ వున్నాయా? మరి మా చక్కన్న గారు....?"

"ఎప్పటి చక్కన్నగారి మాటమ్మా. ఆ తర్వాత మాలోనూ చాలా మార్పు వచ్చింది. పెద్ద పెద్ద వాళ్ళందరూ వస్తుంటారు. వారి సౌక ర్యార్థం వారికి కావలసిన విధంగా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నాం" అన్నారు ఇంద్రులవారు.

"అలాగా, చాలా సంతోషం" మెచ్చుకున్నది భానుమతిగారు.

"ఇప్పుడు మీకు ఫిల్టర్ కాఫీ పంపించమంటారా? ఇన్‌స్టెంట్ కాఫీనా? ఎక్స్‌ప్రెస్సో కాఫీనా?" అడిగారు పరిచాలకులు.



"ఇప్పుడేం వద్దు, ఇప్పుడేగా వచ్చాను. కాస్త విశ్రాంతి తీసు కుని...."

ఆవిడ చెప్తుంటే ఇంద్రులవారు కాస్త తటపటాయించారు.

"అక్కడ అందరూ మీ కోసం ఎదురు చూస్తున్నారు. ఇంతకాలం ఏదో విధంగా ఆపగలిగాం. ఇక మా వల్ల కావడం లేదు. మీరు వెంటనే వచ్చి పరిస్థితి చక్కదిద్దాలి" అన్నారు.

"ఏమిటా పరిస్థితి? నేనొచ్చి ఏం చెయ్యాలి?" అడిగిందావిడ.

"రండి తమరే చూద్దురుగాని" అంటూ తీసుకువెళ్ళారు.

అక్కడ పెద్ద సభ. తండోపతండాలుగా జనం. ఒక మూల వేదిక. దానిమీద తల పట్టుకుని నిలబడి వుంది రంభ.

జనం ఈలలు వేసి గొడవ చేశారు. వాద్యబృందంవారు వాయిం చడం మొదలు పెట్టారు. స్వర్గలోక గాయనీమణి కంఠం సవరించు కుని *'పిలచిన దిగువటరా?'* అని పాట మొదలు పెట్టింది. వెంటనే రంభ లేని ఉత్సాహం తెచ్చుకుని ఆడడం మొదలు పెట్టింది.

జనం, "ఆపు....ఆపు...." అంటూ గొడవ పెట్టారు.

రంభ ఆట్టం మానేసి దీనంగా నిల బడింది.

"చూశారా అమ్మా, ఇదీ పరిస్థితి. వీరంతా భూలోకవాసులు. వీరికి వినోదం కలిగించడం మా బాధ్యత. వీరందరికీ మీరు చేసిన నాట్యం చూడాలని కుతూహలం. మా నర్తకీమణులందరూ ప్రయ త్నించి విఫలులయ్యారు. రంభ మాత్రం ఆ నాటి నించీ ఈనాటి దాకా ఓపిగ్గా ప్రయత్నిస్తోంది. అయినా ఆవిడ వశం కావడం లేదు. ఈ జనం కోరిక తీర్చకపోతే మాకు

*(మిగతాభాగం పత్రికలో చదవండి)*